ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -347 పేజీలు - 08 వెల - 06/- శనివారం 22 మార్చి 2025


## రాజకీయ లబ్ధికోసమే
# హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు మిగతాది 2లో...

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనల
# ఖర్చు రూ. 258కోట్లు

**రాజ్యసభలో ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చుపై మ్రల్లికార్జున ఖర్గే ప్రశ్న**

**బదులిచ్చిన విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా**

**2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలు**

**రూ. 258కోట్లు ఖర్చయినట్లు వెల్లడి**



న్యూఢిల్లీ,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హోటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు.మిగతాది 2లో...

## తిరుమలలో అన్యమతస్తులకు
# చోటులేదు

**శ్రీవారి దర్శనం అనంతరం మీడియాతో చంద్రబాబు**





- వేరే వారు ఎవరున్నా తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశం
- ఏడుకొండలపై ఎటువంటి అపవిత్ర కార్యక్రమాలు జరగొద్దు
- ఇప్పటికే ప్రక్షాళన చేపట్టాం.. చేయాల్సింది చాలా ఉంది
- తిరుమల కొండపై వాణిజ్యపర కార్యకలాపాలు నిషేధం
- రాష్ట్ర రాజధానులలో శ్రీవారి ఆలయాలను నిర్మిస్తాం
- ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు

2లో



తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసు కోవాలని టీటీడీ అధికారులను ఆదేశించారు.. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించ దానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతరు అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. గడచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నిక ల వేళ చెప్పినట్టు గుర్తు చేశారు.

## మంత్రి ఫరూక్ సతీమణి కన్నుమూత

ప్రగాడ సంతాపం తెలిపిన సియం, డిప్యూటీ సియం, మంత్రులు, రాజకీయ ప్రముఖులు.

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రి ఫరూఖ్ భార్యషహనాజ్

సంతాపం తెలిపిన కూటమి పెద్దలు



2లో

## నేడు కర్నూలు
## పర్యటనకు పవన్ కళ్యాణ్

**భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం**



కర్నూలు,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ శనివారం రోజు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.. కర్నూలు జిల్లా పర్యటనకు ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో పవన్ కల్యాణ్ పర్యటన ముగియనుంది..మిగతాది 2లో...

## ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో
# నోట్ల కట్టలు

**విచారణకు సుప్రీం అవకాశం**

**ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో అగ్నిప్రమాదం**

**అగ్నిమాపక సిబ్బందికి కనిపించిన నోట్ల కట్టలు**

**అలహాబాద్ హైకోర్టుకు న్యాయమూర్తి వర్మ బదిలీ**

**కొలీజియం సీరియస్ చర్యలకు సిఫార్సు**

న్యూఢిల్లీ,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదం తర్వాత భారీ మొత్తంలో నగదు లభ్యం కావడం కలకలం రేపింది. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను వేరే హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయించింది.మిగతాది 2లో...



## సిబిఐని
## ప్రతివాదిగా చేర్చండి

**వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం**

**కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్**



హైదరాబాద్,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణలో ఉన్న విషయం తెలిసిందే.

మిగతాది 2లో...

## వన్యప్రాణుల సంరక్షణకు
# ప్రత్యేక చర్యలు

అమరావతి:,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): వన్యప్రాణుల సంరక్షణకు ఏపీప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పులుల సంరక్షణ అంటే కేవలం పులుల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని.. వన్యప్రాణులు, స్థానిక సమాజాలకు ప్రయోజనం చేకూర్చే సామరస్యపూర్వక పర్యావరణ వ్యవస్థను నిర్వహించడమని చెప్పారు. ఇవాళ(శుక్రవారం) పులులపై వార్షిక నివేదికను విడుదల చేసి, నగరవనం లోగోను పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.మిగతాది 2లో...





## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

**ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు**

**నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్**

హైదరాబాద్,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్): మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. మిగతాది 2లో...

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

**(మొదటి పేజి తరువాయి)**

. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు,

వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ. 1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

# తిరుమలలో అన్యమతస్తులకు చోటులేదు

తిరుమల **మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):**

నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు కుటుంబం ప్రస్తుతం తిరుమలలో ఉన్న సంగతి తెలిసిందే. అన్నప్రసాద కేంద్రంలో మనవడి పేరిట అన్న వితరణ చేసిన అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో కీలక సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతరు అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. భక్తులకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. ఏడు కొండలు వెంకటేశ్వరస్వామి సొంతం అని స్పష్టం చేశారు. ఏడు కొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగరాదని అన్నారు. గడచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నికల వేళ చెప్పానని... అధికారంలోకి వచ్చాక ఆ మేరకు చర్యలు తీసుకున్నానని వివరించారు. అప్పట్లో ఏడు కొండలను ఆనుకుని ముంతాజ్ హొటల్ కు అనుమతి ఇచ్చారని, ఆ హొటల్ కు 20 ఎకరాలు కేటాయించారని చంద్రబాబు విమర్శించారు.

దీనిపై తాము చర్యలు తీసుకున్నామని, మరో 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు భూ కేటాయింపులను కూడా రద్దు చేశామని తెలిపారు. ఏడు కొండలను ఆనుకుని వాణిజ్యపరమైన అంశాలకు అనుమతించేది లేదని ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటులేదని స్పష్టంగా చెప్పామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపడడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని స్పష్టం చేశారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆయా రాష్ట్రాల సీఎంలు కూడా ముందుకొస్తే త్వరితగతిన ఆలయ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. అంతేగాకుండా, ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్న చోట ఆలయాలు నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు.

# మంత్రి ఫరూక్ సతీమణి కన్నుమూత

అమరావతి **మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్(69) శుక్రవారం ఉదయం హైదరాబాదులో కన్నుమూశారు. షహనాజ్ మృతి విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రివర్గ సహచరులు మంత్రి ఫరూఖ్ కు ఫోన్ చేసి పరామర్శించారు. మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రి ఫరూక్ తో ఫోన్లో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వెల్లడించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అజాతశత్రువుగా రాజకీయరంగంలో ఉన్న ఎన్ఎండి ఫరూక్ కుటుంబ బాధ్యతలు అన్నింటిని ఆయన సతీమణి చూసుకున్నారు. నంద్యాలలో స్థానికంగా ఉంటూనే ప్రతి ఒక్కరినీ ఆప్యాయతలతో పలకరించే వ్యక్తిగా ఫరూక్ సతీమణి సెహనాజ్ అందరి మనసులో చిరస్థాయిగా నిలిచారు. గత



రెండు సంవత్సరాలుగా ఆమె శ్వాసకోశ ఇబ్బందులకు చికిత్స పొందుతున్నారు. మంత్రి ఫరూక్ సతీమణి ఎన్ఎండి షహనాజ్ పవిత్ర రంజాన్ మాసంలో శుభప్రదమైన శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ పవిత్ర రోజున దహన సంస్కారాలు చేయాలని పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాదులో నాంపల్లి లోని హాజ్ హౌస్ మసీదులో అంతిమ ప్రార్థనలు రాత్రి 8.00 గంటలకు నిర్వహించి, తదనంతరం తద్ఫాయిన్ (ఖననం) డెక్కన్ కాలేజ్ ఎదురుగా ఆగాపుర పాన్ మండి ఖబరిస్తాన్ నందు జరిగాయి.

**చివరి కోరిక మేరకు**

ఏపీ న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్ గారి చివరి కోరిక మేరకు అంత్యక్రియల స్థలం ఆగాపుర పాన్ మ%శీ%డి కబరిస్తాన్ లో నిర్వహించారు. తన తల్లిదండ్రుల తద్ఫాయిన్ (ఖననం) కూడా ఆగాపుర లో జరిగినందున, తన మరణానంతరం తన అంత్యక్రియలను అక్కడే జరపాలని ముందే తెలిపినందున, ఆమె కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆగాపురలో సెహనాజ్ గారి పార్ధీవ దేహానికి ఖననంను అశ్రు నయనాలతో పూర్తి చేసారు. కాగా ఏపీ రోడ్లు భవనాలు పెట్టుబడిల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి. వి జయ నాగేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య తోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు నివాళులర్పించారు.

# విశాఖ మహానగర కొత్త మాస్టర్ ప్లాన్

**భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీ**

**అవసరమైన మేర రోడ్ల విస్తరణ**

**నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి**

**విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష**

అమరావతి,**మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):**

నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్షించారు. అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు-



తెలిపారు. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించామన్నారు. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు- చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు- చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ-, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు.

మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు- చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ఎ÷-లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీ-డీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు- మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు. వైజాగ్ అభివృద్ధిపై సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ. 258కోట్లు

**(మొదటి పేజి తరువాయి)**

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హొటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు.

ఖర్గే అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లగా రూ. 258కోట్లు ఖర్చయినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. అదే 2024 సెప్టెంబర్ లో యూఎస్ పర్యటనకు రూ. 15.33కోట్లు ఖర్చయిందన్నారు.కాగా, 2022 నుంచి 2024 మధ్య ప్రధాని మోదీ సందర్శించిన విదేశీ దేశాల జాబితాలో అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానా ఉన్నాయి.

## నేడు కర్నూలు పర్యటనకు పవన్ కళ్యాణ్

**(మొదటి పేజి తరువాయి)**

ఉదయం 9.05 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకోనున్నారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పూడిచెర్ల చేరుకోనున్నారు పవన్.. పూడిచెర్లలో ఫారంపాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు కలెక్టర్. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు-, భద్రత గురించి ఎస్పీతో చర్చించారు. సుమారు సభకు 4వేల మంది వరకు హాజరు కానున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, పూడిచర్లలో ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత కర్నూలు ఎయిర్ పోర్టు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లనున్నారు.

## సిబిఐని ప్రతివాదిగా చేర్చండి

**(మొదటి పేజి తరువాయి)**

ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా.. పురోగతి ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి ఈ హత్య చోటు-చేసుకుందని.. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగు తోందని.. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు. సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు ఇచ్చారనీ.. అయితే, హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరదు గనక హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ అధికారులు చెబుతుండటంతో.. దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు- తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు- ఈ కేసులో నిందితులందరికీ నోటీ-సులు వ్యక్తిగతంగా నోటీ-సులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో నోట్ల కట్టలు

**(మొదటి పేజి తరువాయి)**

జస్టిస్ యశ్వంత్ వర్మ ఆ సమయంలో ఢిల్లీలో లేరు. అగ్నిప్రమాదం గురించి కుటుంబ సభ్యులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మంటలు ఆర్పివేసిన తర్వాత, అగ్నిమాపక సిబ్బందికి ఒక గదిలో భారీగా నోట్ల కట్టలు కనిపించాయి. దీనిని అధికారులు ఐటీ లెక్కల్లో చూపించని డబ్బుగా గుర్తించారు.స్థానిక పోలీసులు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగా, వారు ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా దీనిపై తీవ్రంగా స్పందించారు. వెంటనే కొలీజియం సమావేశం ఏర్పాటు చేశారు. జస్టిస్ వర్మను వెంటనే బదిలీ చేయాలని కొలీజియం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. ఆయన 2021 అక్టోబర్‌లో అలహాబాద్ నంచే ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు.అయితే, కొలీజియంలోని కొంతమంది సభ్యులు ఈ ఘటనను బదిలీతో వదిలేస్తే న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ మసకబారుతుందని అభిప్రాయపడ్డారు. జస్టిస్ వర్మను రాజీనామా చేయమని అడగాలని, నిరాకరిస్తే పార్లమెంటు ద్వారా తొలగించేందుకు సిఫార్సు చేయాలని కొందరు అభిప్రాయపడ్డారు.రాజ్యాంగ న్యాయస్థానం న్యాయమూర్తులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు 1999లో సుప్రీంకోర్టు ఒక విధానాన్ని రూపొందించింది. దీని ప్రకారం, ఫిర్యాదు అందిన వెంటనే ప్రధాన న్యాయమూర్తి సంబంధిత న్యాయమూర్తి నుంచి వివరణ కోరుతారు. ఒకవేళ సమాధానం సంతృప్తికరంగా లేకపోతే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు.

## వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సందర్భగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రస్తుతం ఏపీవ్యాప్తంగా 50 నగరవనాలు ఉన్నాయని స్పష్టం చేశారు. 2024-25 సంవత్సరానికి మరో 11 నగరవనాలు మంజూరు చేయబడ్డాయని అన్నారు. పిఠాపురంలో ఒక నగరవనం కూడా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం రాష్ట్ర పచ్చదనాన్ని 50శాతానికి పెంచడానికి, పులుల కారిడార్లను బలోపేతం చేయడానికి, క్షీణించిన ఆవాసాలను పునరుద్ధరించడానికి, పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని పెంచడానికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. వన్యప్రాణులను రక్షించడానికి, పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, క్షేత్ర సిబ్బంది, పరిరక్షకులు నిబద్ధతతో పని చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

**(మొదటి పేజి తరువాయి)**

ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# పోసానికి గుంటూరు కోర్టు బెయిల్

## నేడు విడుదలయ్యే అవకాశం

**గుంటూరు,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):**వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు- కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకు నేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ- వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

# పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదం

**ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా దాడి**

**కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు**

**దాడి ఘటనపై విచారణకు ఛైర్మన్ కొనకళ్ల ఆదేశం**



బెంగళూరు,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):
పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా జరిగిన దాడిపై ఏపీ ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. ఈ దారుణంపై కర్ణాటక అధికారులకు ఫిర్యాదు చేయగా.. అక్కడి ఉన్నతాధికారులు కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు- విధించారు. ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై విచారణ జరపాలని బెంగళూరులోని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. కడప జిల్లా ఆర్టీసీ డ్రైవర్‌పై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ తీవ్రంగా దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రొద్దుటూరు డిపోలో పనిచేసే ఎన్ఆర్ఎస్ రెడ్డి విధి నిర్వహణలో భాగంగా గురువారం బెంగళూరుకు వెళ్లగా.. పార్కింగ్ విషయంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఎన్ఆర్ఎస్ రెడ్డిపై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ముఖంపై పిడిగుద్దులు కురిపిస్తూ.. కింద పడేసి కాళ్లతో తన్నాడు. బాధతో అతడు ఆర్తనాదాలు చేసినా వదలకుండా చితకబాదాడు. ఈ ఘటనపై ఏపీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలు మండిపడ్డాయి. తక్షణమే కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసేలా ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. దీంతో ఈ వ్యవహారంపై ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. బెంగళూరులోని ఏపీఎస్ఆర్టీసీ ట్రాఫిక్ మేనేజర్ ద్వారా కర్ణాటక అధికారులకు ఫిర్యాదు చేయించడంతో సదరు ఆర్టీసీ డ్రైవర్‌ను సస్పెండ్ చేశారు. బెంగళూరులో ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి ఘటనపై ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును ఆదేశించారు. దాడి చేసిన కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలని సూచించారు. దాడికి గురైన ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఎండీకి ఆదేశాలు జారీ చేశారు.

# జాతీయ గీతాన్ని అవమానపర్చిన నితీష్

## క్షమాపణలు చెప్పాలని తేజస్వీ డిమాండ్



**పాట్నా,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):** బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. 'బీహారీ'గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. 'ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.

# త్వరలో స్వదేశానికి మరికొంతమంది అక్రమ వలసదారులు



**న్యూఢిల్లీ,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):**
తాను గెలిస్తే అక్రమ వలసదారులను దేశం నుంచి సాగనంపుతానంటూ చేసిన శపథాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నెరవేర్చుకుంటున్నారు. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న పలు దేశాలకు చెందిన వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వందలాది మంది భారతీయులను కూడా స్వదేశానికి తరలించారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 300 మందికిపైగా భారతీయుల్ని ట్రంప్ సర్కార్ ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తరలించింది. తాజాగా మరో 295 మంది భారతీయుల్ని వెనక్కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు అక్రమ వలసల అంశంపై పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చింది. 'జనవరి 2025 నుంచి ఇప్పటి వరకూ మొత్తం 388 మంది భారతీయుల్ని అమెరికా వెనక్కి పంపింది' అని రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు.

# కూటమి పై నమ్మకం పెరిగింది

**ఉద్యోగుల బకాయిలకు రూ. 6200 కోట్లు కేటాయించడం సంతోషకరం..**

**నిధులలో రిటైర్డు పెన్షనర్లకు గుర్తిస్తే బాగుంటుంది..**

**ఉద్యోగ భద్రతకు ' కూటమి' భరోసానిచ్చింది..**

**పి.ఆర్.సి. పే స్కేల్ కు.. కమిషన్ ను నియమించాలి**

**ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు డిమాండ్**




**కర్నూలు ప్రతినిధి మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):**
గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగులకు అభద్రత భావం ఉండేదని, వేల కోట్లు బకాయిలు పెండింగ్ పెట్టారని తీవ్ర ఆందోళనకు గురైన ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు కూటమి ప్రభుత్వం నమ్మకం పెరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ. 6200 కోట్లు పైగా కేటాయించడం ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కర్నూలు కలెక్టరేట్ లోని పొదుపు భవనంలో ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ నాగరాజు అధ్యక్షతన శుక్రవారం ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లుతోపాటు సహ చైర్మన్ శ్రీనివాస రావు అమరావతి జిల్లా కార్యవర్గంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొప్ప రాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల బకాయింపు చెల్లించేందుకు రూ. 6200 కోట్లు కేటాయించడం అభినందనీయమని, దీంతో ఉద్యోగులకు భరోసా, నమ్మకం పెరిగిందన్నారు. ఈ నిధులలో రిటైర్డు పెన్షనర్లు కు కొంత కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలని కోరారు.

**ఎప్పటికప్పుడు డి.ఏ.లు చెల్లించాలి**

వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన జి.పి.ఎఫ్, ఏపీ జి.ఎఫ్, మెడికల్ తదితరవి ఇవ్వలేదని, డి.ఏ.లు కూడా పెండింగ్ పెట్టి వెళ్లిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిఏలు చెల్లించిందని, ప్రస్తుతం 2024 జనవరి, జూలై, 2025 జనవరి డి.ఏ.లు మాత్రమే పెండింగ్ లో ఉందని, అవి కూడా త్వరగా ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించిన మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ.లు ఎప్పటికప్పుడు చెల్లిస్తే సమస్య ఉండదని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**పి.ఆర్.సి. పే స్కేల్‌కు కమిషన్ ను నియమించండి**

ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించి పి.ఆర్.సి. పే స్కేల్ కు సంబంధించి ఇప్పటి వరకు కమిషన్ ను నియమించలేదని, ఈ విషయమై గత ప్రభుత్వానికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. ఐ.ఆర్., పిఆర్‌సి, అరియర్స్ 1.07.2018 నుంచి 31.12.2021 వరకు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తోందని, ఈ క్రమంలో పి.ఆర్.సి. కమిషన్ ను అధికారికంగా నియమించాలని ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

**ఏపీ జేఏసీ కర్నూలుకు ప్రశంస..**

ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ఒత్తిడి తీసుకువస్తామన్న ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు%ా% కర్నూలు జిల్లా కార్యవర్గంపై ప్రశంసల వర్షం కురిపించారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ప్రభుత్వ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా.. వెంటనే కర్నూలు జిల్లా అధ్యక్షుడు నాగరాజు తమ దృష్టికి తీసుకొస్తున్నాడని, ప్రభుత్వ సంక్షేమం కోసం ఏపీ జేఏసీ అమరావతి నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ వై. కృష్ణ, జనరల్ సెక్రటరి వెంకట రాజు, మహిళా సంఘం జిల్లా సెక్రటరి సహేరా భాను, రెవెన్యూ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరి రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ లో అప్లోడ్ పై సమీక్ష సమావేశం

**నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమారాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యక దృష్టి ఉంచాలి**

**రౌడీయిజం తగ్గించే దిశగా రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**







నంద్యాల క్రైం, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది. ఈ సమావేశం నందు పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను సిసిటీఎన్ఎస్ నందు అప్లోడ్ చేసిన వాటి ఆధారంగా సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సిసిటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, పిటీ కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యక దృష్టి ఉంచాలని నేరం చేసిన వారికి శిక్ష పడేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన బాలురు, బాలికలు యొక్క విషయాలలో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించాలి.స్కూల్ ,కళాశాలలు,హాస్టల్ లలో విధ్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కల్పించాలి. మర్డర్ కేసుల్లో, అనుమానాస్పద మృతి కేసుల్లో త్వరితగతిన పురోగతి పొందేలా చూసుకుంటూ అభియోగ పత్రాలను వీలైనంత తొందరగా కోర్టులో ధాఖలు చేయాలన్నారు. దర్యాప్తు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రైమ్ రికార్డు సిడి ఫైల్స్ తయారు చేయడంలో , సిసిటీఎన్ఎస్ లో వివరాలు నమోదు అప్ డేట్ చేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నాయో తెలియజేశారు. ఎమి చేయాలి, ఎమి చేయకూడదనే విషయాలను తెలియజేశారు. ఎన్. డి.పి. ఎస్ పోక్సో కేసులలో నిందితుయాలపై నిఘా ఉంచాలి. అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలి. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, భాహిరంగ మధ్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి.నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలి. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నేరాల నియంత్రణలో , స్పెషల్ బ్రాంచ్ విధులలో,పెండింగ్ కేసులు తగ్గించడంలో, లోక్ అదాలత్ లో కేసులు డిస్పోసల్ చేయడంలో, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణలో, శ్రీశైలం బందోబస్తు విధులలో, ఎన్ బి డబ్ల్యూ ఎస్ వారెంట్ లను ఎగ్జిక్యూట్ చేయడంలో, పి జి ఆర్ ఎస్ కేసుల పరిష్కారంలో,ముద్దాయిలకు శిక్షపడుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యాక్రమం నందు జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల ఎస్ డి పి ఓ మంద.జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, డీఎస్పీలు ప్రమోద్, రామాంజి నాయక్, ట్రైనీ డిఎస్పి రాజసింహారెడ్డి పాల్గొన్నారు.

## నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో

# సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

**నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి**



నంద్యాల క్రైం, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్):
సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో, మహనంది, బండి ఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం, గడివేముల పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఉత్సవాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవాలి. సభలు, ఊరేగింపులు, బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది. ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది. పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# భగత్ సింగ్ వర్ధంతి  మాదకద్రవ్యాలను, అత్యాచారాలను అరికడుదాం

## -విద్యార్థుల భవిష్యత్తును కాపాడుదాం-ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ







**కర్నూలు ప్రతినిధి మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్):** భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 94 వర్ధంతిని పురస్కరించుకొని నగరంలో ఫర్ మెన్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ, సర్వోదయ ఐటిఐ కళాశాలలో మాదకద్రవ్యాలను అత్యాచారాలను అరికడుదాం-విద్యార్థుల భవిష్యత్తుని కాపాడుకుందాం అనే అంశంపై ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. ఫర్ మెన్ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్, సర్వోదయ ఐటిఐ కళాశాల లో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అబూబకర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులను ఉద్దేశించి ఫర్ మెన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇంద్ర శాంతి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు అత్యాచారాలను అరికట్టాలని వాటిని అరికట్టినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. నాడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లు 1931 వ సంవత్సరం మార్చి 23వ తేదీ నవ్వుతూ భారతదేశానికి సామ్రాజ్యవాద బ్రిటిష్ నుండి విముక్తి కావాలని అసువులు బసారు. చిన్న వయసులోనే స్వతంత్ర పోరాటానికి ఆకర్షితులై స్వాతంత్ర పోరాటంలోకి యావత్ దేశంలోని విద్యార్థులు యువకులను పెద్ద ఎత్తున భారత్ నవ జవాన్ సభ పేరుతో సమీకరించారని తెలిపారు. వారు నాడు దేశం కోసం త్యాగం చేసి అమరులై మనందరికీ ఉపయోగపడ్డారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు యువకులు అత్యాచారాలు మాదకద్రవ్యాలు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాగా చదువు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని పిలుపునిచ్చారు. గుజరాత్ లోని ఆదాని పోర్ట్ లో పట్టుబడిన డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం వస్తున్నట్లు అప్పుడు అధికారులు తెలిపారు. ఆ డ్రగ్స్ విలువ మూడు లక్షల కోట్లు అంటే ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అంతా అంత డ్రగ్స్ మన రాష్ట్రంలోని ప్రవేశిస్తే మొత్తం విద్యార్థులు యువకులు వాటికి బానిసలై వారి ఆరోగ్యాలను పాడు చేసుకుని ఆ మత్తులో ఉండడంవల్ల అనేక అశ్లీలత మరియు అత్యాచారాలలో పాల్గొని అమాయకులైన మహిళలు పసి పిల్లలను సహితం బలి తీసుకుంటున్నారని ఇలాంటి దుర్మార్గమైన యువత భవిష్యత్తును చెడగొట్టే డ్రగ్స్ అత్యాచారాలను పూర్తిగా అరికాడుదాం విద్యార్థుల భవిష్యత్తును కాపాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల అధ్యాపకులు విజయ్, ఫర్ మెన్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నాగన్న, బాలు , హనుమంతు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ బాషా, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ హరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు

## ...ఎస్ టియు



కర్నూలు ప్రతినిధి మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్ : రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని,ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్ టియు జిల్లా అధ్యక్షులు ఎస్.గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సలాం ఖాన్ ఎస్టియు భవనంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయినప్పటికీ 12వ పిఆర్సి నియామకం,మధ్యంతర భృతి,పెండింగ్ బకాయిలు, పెండింగ్ డిఏలు,సరెండర్ బకాయిలు, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో ఉందని ఇది తగదని అన్నారు.పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు ఉపాధ్యాయులలో తీవ్రఅసంతృప్తి నెలకొందని చెప్పారు.గత తొమ్మిది నెలల నుండి విద్యా సంస్కరణల పేరుతో ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేశారన్నారు.ప్రభుత్వం వెంటనే 12వ పి ఆర్ సి చైర్మన్ నియామకం చేపట్టాలని, 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని,పెండింగ్ డీఏలు,పెండింగ్ బకాయిలు,సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని,సిపిఎస్ జిపియస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని,జీఓ నెంబర్ 117రద్దు తదనంతరం ఏర్పాటు చేయబోయే అన్ని ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు నడపాలని,అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పదవ తరగతి పరీక్షల విధులలో ఉన్న సిఎస్,డిఓ,ఇన్విజిలేటర్లను చిన్న చిన్న కారణాలతో సస్పెండ్ చేయడం తగదన్నారు.పదవ తరగతి మూల్యాంకన విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మేమో 57ను అమలు చేయాలని,పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు కల్పించాలని,1998,2008 యంటియస్ ఉపాధ్యాయుల పదవి విరమణ వయసును 62సంవత్సరాలకు పెంచాలని,దశలవారీగా వారిని క్రమ బద్ధీకరణ చేయాలని,ఏప్రిల్,మే నెలలో జరగబోయే బదిలీలు,పదోన్నతులు పారదర్శకంగా జరపాలని కోరారు. కస్తూర్బా ఉపాధ్యాయులకు ఎంటిఎస్ విధానాన్ని వెంటనే అమలు చేసి, దశలవారీగా క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే.జనార్ధన్,మాజీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షఫీ,ఉపాధ్యాయ కన్వీనర్ దేవదాసు,సీనియర్ నాయకులు ఇస్మాయిల్ సాహెబ్,అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు

# మధ్యవర్తిత్వం పై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమము





**కర్నూలు ప్రతినిధి మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు 17-03-2025 నుండి 21-03-2025 వరకు కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యాలయ భవనం లో జరిగిన శిక్షణ కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి/ జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి. కభర్ది గారు హాజరయ్యారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17 నుంచి 21




వరకు (భావన %డ% మధ్యవర్తిత్వం యొక్క సాంకేతికతలు) మధ్యవర్తిత్వంలను యే విధంగా చేయాలి అని న్యాయవాదులకు అవగాహన కల్పించమన్నారు. కేరళ నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్ మరియు జ్యోతి గోపినాథన్ గారు న్యాయమధ్యవర్తిత్యం పై వాదులకు శిక్షణ ఇచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కభర్ది మరియు సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి గారు మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు, సామాజిక సేవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హబ్‌గా అమరావతి

**మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):** క్రికెట్ మ్యాచ్‌లకు విశాఖపట్నం స్టేడియంలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దామని ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. రెండు నెలల కాలంలోనే ఆధునిక హంగులు అమర్చామని ఆయన తెలిపారు. రెండు మ్యాచుల తర్వాత ఎలివేషన్ పనులు పూర్తిచేస్తామని వివరించారు. శుక్రవారం ఆయన విజయవాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌ల సహకారంతోనే ఏసీఏ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానన్నారు.విశాఖ స్టేడియంలో మౌలిక వసతులు లేవని చెప్పడంతో జనవరి 20 నుంచి మార్చి ఒకటో తేదీనాటికి స్టేడియంలో ఆధునిక హంగులతో సౌకర్యాలను ఏర్పాటుచేశామని తెలిపారు. స్టేడియంలోని 34 గదులను అభివృద్ధి



చేయడంతోపాటు, 320 టాయిలెట్లను కూడా ఆధునికీరించామన్నారు. స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్ చూసి స్వయంగా వెంకటపతిరాజు మెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులకు వినోదం పంచేలా స్టేడియం తీర్చిదిద్దామని, రెండు మ్యాచ్‌లు పూర్తయ్యాక ఎలివేషన్ పనులు పూర్తి చేస్తామని ఎంపీ చెప్పారు. అన్ని ఫ్లడ్ లైట్ల ఏర్పాటుతో పాటు రెండు నెలల కాలంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.అమరావతిని కూడా స్పోర్ట్స్ హబ్ గా అభివృద్ధి చేస్తామని కేశినేని చిన్ని తెలిపారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఏపీలో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ కూడా సహకారం అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా అమరావతిలో స్టేడియానికి జైస్వాల్ అనుమతి కూడా మంజూరు చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది 30 గ్రౌండ్లను అభివృద్ధి చేయడమే ఏసీఏ లక్ష్యమని ఆయన ప్రకటించారు. త్వరలో విజయనగరం, మూలపాడుల్లో క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేయనున్నట్లు ఎంపీ చిన్ని వివరించారు. ఏసీఏ ఆధ్వర్యంలో ఏపీ నుంచి ఉత్తమ క్రికెటర్లను తయారుచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతులు తీసుకున్న మంత్రి టీజీ భరత్




**కర్నూలు ప్రతినిధి మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్):**విజయవాడలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలో భాగంగా మిక్సడ్ డబుల్స్, మెన్స్ సింగిల్స్‌లో ఆయన గెలుపొందారు. మెన్స్ డబుల్స్ లో రన్నర్ , టగ్ ఆఫ్ వార్ లో విన్నర్ గా నిలిచారు. అనంతరం విజయవాడ నగరంలోని ఏ-కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. పోటీలు ఆద్యంతం ఉత్కంఠగా సాగినప్పటికీ తామంతా సోదర భావంతో ఆడినట్లు మంత్రి తెలిపారు. బహుమతులు తీసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన స్టేట్  అబ్జర్వ్ అధికారి.




**పాణ్యం, ప్రతినిధి, మార్చి 21,ప్రజా రిపబ్లిక్ న్యూస్:** పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన స్టేట్ అబ్జర్వర్ జెడి సర్వీస్ అబ్రహం  పాణ్యం మండలంలోని విజయానికేతన్, గవర్నమెంట్ హై స్కూల్ పాణ్యం, ట్రైబల్ స్కూల్ గర్ల్స్ బలపనూరు స్కూళ్లను తనిఖీ చేయడం జరిగినది. కార్యక్రమంలో డి ఇ వో, జనార్దన్ రెడ్డి,మండల విద్య అధికారులు, కోటయ్య,  సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు,

# ఎస్.వి.దంపతులకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ సలీం భాయ్ ఘనసన్మానం



**కర్నూలు ప్రతినిధి మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):** మాజీ ఎమ్మెల్యే కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్.వి.మోహన్ రెడ్డి,ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షురాలు ఎస్. వి.విజయ మనోహరిలను వైఎస్ఆర్సిపి స్టేట్ మైనారిటీ సెక్రటరీ నియమించబడ్డ సలీం భాయ్ పూలమాలవేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్.వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పజెప్పిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సలీం భాయ్ మాట్లాడుతూ కర్నూలు నగరం వైఎస్ఆర్సిపి కంచుకోట అని ముస్లిం సామాజిక వర్గంలో ఎస్.వి.మోహన్ రెడ్డికి తిరుగులేని ఆదిక్యత ఉందని,ఆయన నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి తాము కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు,సలీం భాయ్ మిత్ర బృందం పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి సమక్షంలో చేరిక



**కర్నూలు  ప్రతినిధి మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్):**కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార టీడీపీ కి ఎదురు దెబ్బ తగిలింది.. నగరంలోని అధికార టీడీపీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 11వ వార్డు ఎర్ర బురుజు, 2 వార్డ్ నుండి  500 మంది టిడిపి కార్యకర్తలు పార్టీ వీడి వైసీపీ లో చేరారు.మాడపోగు  పూర్ణ చంద్రుడు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీ లో చేరిన వారికీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు,  కమతం పరుశురాం .MC,నాగరాజు, రాముడు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో  పార్టీ కండువా కప్పుకున్న వారు , రాజు, తిరుమలేశు , శ్రీనాథ్, ఆనంద్, రాజశేఖర్, అరుణ్, సాయి, మధు, చిన్ని, కిషోర్,.

# కర్నూలు నగరంలో కాశపోగు సంజన్న హత్య కేసులో 5 మంది ముద్దాయిలు అరెస్టు

**... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**-హత్య కేసుకు ఉపయోగించిన ఆయుధాలు, కార్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**-రౌడీ షీటర్ల పై నిఘా పెంచాం.**

**-రెండు కుటుంబాల మధ్య గొడవలే ఈ హత్యకు కారణం.**




**కర్నూలు ప్రతినిధి మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు పట్టణంలో ఈనెల 14వ తేదీ శరీన్ నగర్ లో జరిగిన కాశపోగు సంజన్న హత్య కేసులో ఐదుగురు నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..రెండు కుటుంబాల మధ్య తరచూ ఘర్షణలు జరిగాయన్నారు. హత్య కేసులోని నిందితులను ప్రాథమికంగా అరెస్ట్ చేశాం,మిగితా ఆధారాలు సేకరించి ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు.ప్రతి ఆదివారం క్రైమ్ హిస్టరీ ఉన్న వారిని పోలీసు స్టేషన్లకు పిలిపించి విచారిస్తున్నామన్నారు. రౌడీ షీటర్ల పై నిఘా పెంచామన్నారు. 14.03.2025 వ తేదీన రాత్రి సుమారు 09.30 గంటల ప్రాంతంలో కర్నూల్ టౌన్ శరీన్ నగర్ , అల్లి పీర వీర స్వామి భజన మందిరంలో భజన ముగించుకొని బయటకు వస్తున్న కాశపోగు సంజన్న( వయస్సు, 60 సంవత్సరాలు, S/O K.రాజన్న) పై అదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ వడ్డే ఆంజనేయులు అతని కుమారులు, అనుచరులు మరియు మరి కొంతమంది కత్తులు, పిడిబాకులు, కోడవాళ్ళతో దాడి చేసి చంపినారు. కాశపోగు సంజన్న ( 30 వ వార్డు కార్పోరేటర్ జయరాముడు యొక్క తండ్రి) తెలుగు దేశం పార్టీ నాయకుడు. జయరాముడు ఫిర్యాదు పై కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 95/ 2025 నందు వడ్డే ఆంజనేయులు ఏ ఆంజి అతని ముగ్గురు కుమారులు, అతని భార్య మరియు కొంతమంది పై మరి కొంతమందిపై దాడి హత్య మరియు ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారిగా మహిళా పిఎస్ డిఎస్పి కె. శ్రీనివాస చారి కి అప్పగించడమైనది. దర్యాప్తులో సాంకేతిక ఉపకరణాలను ఉపయోగించుకొని, ముద్దాయిల కదలికలు మరియు వారు వాడిన వాహనాలను సీసీటీవీ ల ద్వారా కనుగొని, ఈ దినము అనగా 21.03.2025 వ తేదీ 07.30 గంటలకు కాదాంబరి టౌన్ షిప్ వద్ద నిర్జన ప్రదేశంలో 1)వడ్డే ఆంజనేయులు (52) అతని ముగ్గురు కొడుకులు 2) వడ్డే శివ కుమార్ (20) 3) వడ్డే తులసి (23) 4) రేవంత్ (22) 5) (వారి అనుచరుడు) మాల అశోక్(30) లను అరెస్టు చేయడమైనది,వీరందరిది కర్నూలు టౌన్, శరీన్ నగర్. వారి వద్ద నుండి హత్యకు వాడిన వేట కొడవళ్ళు, పిడిబాకు, రక్తపు మరకలు గల బట్టలు, సెల్ ఫోన్లు, కర్రలు హత్యా సమయంలో వాడిన కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిలను సత్వరముగా కోర్టు ముందు హాజరు పరిచి, విచారణ వేగవంతం చేసి కఠినముగా శిక్ష పడేటట్లు చేయవలెనని జిల్లా ఎస్పీ .విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు.

పై హత్యకు వడ్డే ఆంజనేయులు మరియు మృతుడు సంజన కుటుంబ సభ్యులు మధ్య ఉన్న వారి పాత కక్షలు, వార్డులో ఆధిపత్య పోరు కారణమైనట్లుగా దర్యాప్తులో వెలుగు చూసిందన్నారు.

పై కేసులో చాకచక్యంతో వేగంగా కేసును చేధించి త్వరగా ముద్దాయిలను అరెస్టు చేసిన దర్యాప్తు అధికారి %ఐ.ూ% మహిళా పోలీస్ స్టేషన్ శ్రీ. కె.శ్రీనివాసచారి ని, కర్నూల్ %ాఊూ%, జె. బాబు ప్రసాద్ ని మరియు కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్, కర్నూల్ 3 టౌన్ సిఐ శేషయ్య, కర్నూల్ రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, కర్నూల్ తాలూకా యుపిఎస్ సీఐ శ్రీధర్, కోడుమూరు %జ×% తబ్రేజ్ మరియు సైబర్ సెల్ సీఐ ఎస్ వేణుగోపాల్ తో పాటు ఎస్. ఐ లను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినారు

## అధికారం మదంతో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న నారాయణ విద్యాసంస్థలు : ఎస్ఎఫ్ఐ



**కర్నూలు ప్రతినిధి మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నగరంలో ఉన్నటువంటి నారాయణ విద్యాసంస్థలు అధికార మదంతో ప్రభుత్వం నిబంధనలు కూడా పట్టించుకోకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థలు పరిశీలించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర అధ్యక్ష కార్యదర్శులు అబూబకర్ , సాయి ఉదయ్‌లి మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టరాజ్యంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతను పట్టించుకోకుండా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు అన్నారు. ముఖ్యంగా నారాయణ విద్యాసంస్థలు ర్యాంకులు మార్కుల పేరుతో విద్యార్థులను పాఠశాలలకు రప్పిస్తున్నారు. విద్యార్థులతో మాట్లాడితే తరగతులకు రాకపోతే కాళ్లతో కొడుతున్నారని విద్యార్థులు ఆవేదన తెలియజేశారు. అధికార మదంతో విద్యార్థులను ఇష్ట రాజ్యాంగా ఇబ్బందులు పెడుతూ పెత్తనం చెలాయిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు ఒకటే తెలియజేస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ముఖ్యంగా నారాయణ విద్యాసంస్థలు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐగా కోరుకుంటున్నాము లేని యెడల విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటానికి దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ మల్లేష్ నగర కమిటీ సభ్యులు యోగి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించండి

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**- 3వ వార్డు బండిమెట్టలో విస్తృత పర్యటన**





**కర్నూలు ప్రతినిధి మార్చి 21( రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని 3వ వార్డు బండిమెట్టలో సచివాలయం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ యస.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బండిమెట్ట ప్రాంతంలో ప్రజలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. చిన్నపాటి సమస్యలతో పాటు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, నిరుపయోగ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే భవనాలను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి దామోదర్, ట్రైనీ ఏఈ స్వాతి, శానిటేషన్ ఇంస్పెక్టర్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## టికెట్‌పై రూ.40 అదనంగా వసూళ్లు...

**థియేటర్‌నే సీజ్ చేయించిన మహిళ...**



**అంబేద్కర్,కోనసీమ : ప్రతినిధి మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో "కోర్టు" సినిమా ప్రదర్శిస్తున్న వెంకటరమణ అనే థియేటర్ యాజమాన్యంపై అమలాపురం ఆర్డీఓ కె.మాధవి చర్యలు తీసుకున్నారు.ఈ థియేటర్‌లో టికెట్లు రూ.40 ఎక్కువ చేసి అమ్ముతున్నారని అధికారులకు ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన అధికారులు తనిఖీలు చేపట్టారు.నిజమేనని తేలడంతో ఆర్డీఓ చర్యలు చేపట్టారు.థియేటర్ సీజ్ చేశారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంలో ఓ మహిళ వచ్చి టిక్కెట్టు కౌంటర్ వద్దకు వెళ్లి కోర్టు సినిమాకు రెండు ఫస్ట్‌క్లాస్ టిక్కెట్లు కావాలని అడిగారు. రూ.300 ఇచ్చుకుని రెండు టిక్కెట్లు ఇచ్చాడు కౌంటర్‌లో టిక్కెట్టు అమ్ముతున్నారు.టిక్కెట్టు తీసుకున్న ఆమె నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా అదే కౌంటర్‌లోకి రావడంతో అంతా షాక్ అయ్యారు.ఆ మహిళ వెంట సబార్డినేట్,స్థానిక తహసీల్దార్ ఉండడంతో ఆమె నార్మల్ వ్యక్తి కాదని తెలిసింది.ఆమె సినిమా చూడడానికి రాలేదని తనిఖీల కోసం వచ్చిన అమలాపురం ఆర్డీఓ కె.మాధవి అని తేలింది."కోర్టు" సినిమాకు రూ.110 టిక్కెట్టు అమ్మాల్సి ఉంది.కానీ సాధారణ మహిళగా వచ్చిన ఆర్డీఓకే రూ.150 అమ్మడంతో థియేటర్ యాజమాన్యం అడ్డంగా బుక్ అయింది.లైవ్ సాక్ష్యాలు ఉండటంతో చర్యలకు ఉపక్రమించారు ఆర్డీఓ మాధవి.కేవలం "కోర్టు" సినిమాకే కాదు ఈ థియేటర్‌లో ఆడుతున్న ప్రతి సినిమాకు ధరలు పెంచి అమ్ముతున్నారని రికార్డుల ఆధారంగా గుర్తించారు. థియేటర్ అనుమతుల రెన్యువల్ గడువు ముగిసినప్పటికీ సినిమాలు ప్రదర్శిస్తుండడంపై ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.రెన్యువల్ చేయించుకోకుండా సినిమాలు ప్రదర్శించడం, అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తున్న వారికి నోటీసులు జారీ చేశారు.కేసు నమోదు చేశారు.థియేటర్ సీజ్ చేశారు.

## జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు





**కర్నూలు ప్రతినిధి మార్చి 21 రిపబ్లిక్ న్యూస్** న్యాయ సేవా అధికార సంస్థ వారు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా బి. లీలా వెంకట శేషాద్రి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతు అక్కడి విద్యార్థులకు భారతదేశంలోని వివిధ చర్యలలో మహిళల హక్కులు, మహిళలపై దారుణాలు, సమాజంలో మహిళలపై సంఘ వ్యతిరేక చర్యలు భారతదేశంలోని చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయి. చాప్టర్ 5 మహిళలు & పిల్లలపై BNSనేరాలు, POCSO చట్టం గురించి, LADCS మొదలైనవాటి గురించి అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు. పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించే%శీ%దుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. ఈ సదస్సు లో న్యాయ వాది శివరాం, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి కేర్ సెంటర్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి



**కర్నూల్ ప్రతినిధి మార్చి 21(రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ దగ్గర వి కేర్ హెయిర్ అండ్ స్కిన్ సెంటర్ నిర్వాహకులు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు.. వేలకు వేల రూపాయలు దోచుకుంటున్నారు.. వైద్యానికి ప్రయివేట్ సంస్థల ద్వారా లోన్ ఇప్పించి అప్పుల వూభిలోకి నెట్టుతున్న వి కేర్ సెంటర్ ను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కళ వినతిపత్రం అందించారు.. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న మాట్లాడుతూ హెయిర్ అండ్ స్కిన్ సమస్యల ఉన్న వారిని ఆకర్షించేందుకు అందమైన ఆకర్షణీయమైన ప్రకటనలతో వి కేర్ సంస్థ మోసం చేస్తోందని విమర్శించారు. చిన్నచిన్న సమస్యలతో వెళ్లిన వారిని 10 సెట్టింగ్లు, 15 సెటింగులు వైద్యం చేయాల్సి వస్తుందని వాటి అయ్యే ట్రీట్మెంట్ ఖర్చు సుమారు రూ. 80,000 నుండి రూ. 1లక్షకు పైనే ఖర్చవుతుందని చెబుతూ అంత డబ్బు చెల్లించలేమని కస్టమర్లు చెబితే మీకేం భయం లేదు మేమే ఈఎంఐ పద్ధతిలో ప్రవేట్ సంస్థల నుండి లోన్ ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి కస్టమర్లతో అప్పు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కస్టమర్లకు ఒకటి రెండు సార్లు ట్రీట్మెంట్ కి వెళ్ళిన తర్వాత వారికున్న సమస్య తీరక పోగా కొత్త సమస్యలు తలెత్తడంతో మాకు ఈ ట్రీట్మెంట్ వద్దని కస్టమర్లు మధ్యలో డ్రాప్ అయితే అలా డ్రాప్ కావడానికి వీల్లేదు పూర్తి స్థాయిలో అమౌంట్ చెల్లించాల్సిందే లేకుంటే మీ పైన కేసు పెడతామని బెదిరిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని కావున వి కేర్ హెయిర్ అండ్ స్కిన్ సెంటర్ మోసాల పైన సమగ్ర విచారణ జరిపించి వాటి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ విషయాలన్నీ డిఎంహెచ్ఓ గారి దృష్టికి తీసుకెళ్లగా వి కేర్ సంస్థ తమ పరిధిలోకి వస్తుందో రాదో తెలియదని సమస్య నుండి తప్పుకోవాలని చూస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు , స్కిన్ సెంటర్ అని ఉంటే తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండానే స్కిన్ సమస్యల పైన వైద్యం నిర్వహిస్తున్న వి కేర్ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యల తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని కావున జిల్లా వైద్యశాఖ అధికారులు వెంటనే వీ కేర్ సెంటర్ పై చర్యలు తీసుకొని వి కేర్ సెంటర్ ను సీ చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకొని వి కేర్ సెంటర్ ద్వారా నష్టపోయిన కస్టమర్లకు డబ్బులు తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు

## ఉపాధి లో పది వారాల పెండింగ్ బిల్లుల కు నిరసనగా కూలీల బిక్షాటన....

**ఉపాధి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి... వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్**






**దేవనకొండ మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్):** ఎర్రటి ఎండలో కష్టం చేసిన పనికి కూలీలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పది వారాల పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కూలీలు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి భిక్షాటన ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించారు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ,సిఐటియు మండల కార్యదర్శి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బజారి, పరమేష్ లు మాట్లాడుతూ పది వారాలుగా చేసిన పనికి కష్టానికి వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతకాలని ఎలా కుటుంబాలని బ్రతికించుకోవాలని వారు పేర్కొన్నారు.. పది వారాలంటే దాదాపుగా రెండున్నర నెలల నుండి మూడు నెలలని ఇంతకాలం చేసిన పనికి కూలీలు ఇవ్వకుంటే ఎలా ఎలా అని వారు ప్రశ్నించారు ఉపాధి హామీ పట్ల పేదల పట్ల ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని ఒకవైపు వలసలు వెళ్ళొద్దని బూటకపు ప్రచారం నిర్వహిస్తూ మరోవైపు ఉపాధి హామీ పనులు ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని వారు ఆరోపించారు గతంలో లక్ష కోట్లకు పైగా ఉన్న బడ్జెట్ ప్రస్తుతం 80 వేల కోట్లకు వచ్చిందని అనేక షరతులు, కోతలతో రాజకీయల నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని వారు ఆరోపించారు వ్యవసాయక దేశమైన భారతదేశంలో కేవలం నాలుగు నెలలు మాత్రమే వ్యవసాయ పనులు ఉంటాయని తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళుతుంటారని వలసలు వెళ్లకుండా గ్రామీణ ప్రాంతాల అవసరాల కోసం పనులు కల్పించే ఉద్దేశంతో పెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర ను ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు గతంలో వేసవి అలవెన్సు తాగునీరు, రవాణా అలవెన్స్ ఇచ్చేవారని టెంట్ల సౌకర్యం కల్పించే వారిని అన్ని మౌలిక వసతులను ప్రభుత్వాలు దుర్మార్గంగా తొలగించాలని వారు పేర్కొన్నారు ప్రభుత్వం మేము పేదలవైపు అని నిరూపించుకోవాలంటే పెండింగ్ బిల్లు చెల్లించాలని 150 రోజుల పని 600 రూపాయల వేతనం పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు భూమిలేని కూలీలకు భూమి ఇంటి వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాముడు, వీరేంద్ర, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజాసంఘాల నాయకులు సుధాకర్ రవీంద్ర రామాంజనేయులు మహేష్ రంగడు తదితరులు పాల్గొన్నారు

# కుల గణన చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం అప్రజాస్వామికం

## :-కలబండి. అంకన్న (మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు).

పాములపాడు మార్చి 21 రిపబ్లిక్ న్యూస్:- పాములపాడులోని, సేవా భారతి(వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుల గణన చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం అప్రజాస్వామికం అని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, మండల అధ్యక్షుడు మేకల. జాన్ బాబు, మండల ఉపాధ్యక్షుడు మేకల. సుధాకర్, తదితర నాయకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే. అంకన్న, మండల అధ్యక్షుడు ఎం. జాన్ బాబు, మండల ఉపాధ్యక్షుడు మేకల. సుధాకర్ లు మాట్లాడుతూ 341 ఆర్టికల్స్ సవరణ చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. కనుక బిజెపి, టిడిపి, జనసేన పార్టీలలో నుంచి మాలలు రాజీనామాలు చేసి, బయటకు వచ్చి స్వతంత్ర రాజకీయ ఎమ్మెల్యే, ఎంపీ, మినిస్టర్లుగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ%శీ% ఆర్ఆర్. మిశ్రా వన్ మ్యాన్ కమిషన్ ను ఏపీలో నియమించి, 59 కులాల స్థితిగతులను పరిశీలించి నివేదిక కోరితే 3 రోజుల క్రితం, 3 నెలలలోనే ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందన్నారు. ఈనెల 17వ తేదీన జరిగిన క్యాబినెట్ మంత్రివర్గ సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గం ఎస్సీ వర్గీకరణ నివేదికను ఆమోదించినందుకు ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాల మాదిగలను విడదీసి రాజ్యాధికారానికి, రిజర్వేషన్లకు దూరం చేసే పనిని ప్రధానమంత్రి మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు మంద కృష్ణ మాదిగకు అప్పగించిన పనిని, ఒక ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పని పూర్తి చేస్తున్నాడని, మందకృష్ణ నిజమైన ఉద్యమకారుడైతే 15% ఉన్న రిజర్వేషన్లు, 25% శాతానికి పెంచాటానికి ఉద్యమం చేయాలని. 15% శాతంలో 4 % శాతంమే అమలవుతున్నాయని, కేంద్ర ప్రభుత్వముపై, రాష్ట్ర ప్రభుత్వంపై 15% రిజర్వేషన్లు అమలు చేయు విధంగా మరియు ప్రైవేట్ రంగాలలో ఎస్సీ రిజర్వేషన్లు వర్తించే విధంగా ఉద్యమాలు చేసి ఉంటే ఈపాటికి అన్ని డిమాండ్లు నెరవేరేటివని అన్నారు. అప్పుడు ఎస్సీ జాతి ప్రజలు అభివృద్ధి అయ్యేవారు మరియు రాజ్యాధికారం నాకు దగ్గర అయ్యేదాని, కానీ రాజ్యాధికారానికి దూరం చేసే పనిని ప్రధానమంత్రి మోడీ చెప్పిన పనిని మందకృష్ణ మాదిగ సక్రమంగా అమలు చేస్తున్నాడన్నారు.

ప్రధానమంత్రి మోడీని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లను డౌన్ డౌన్, మోడీ డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. దేశంలోని మాలలంతా ఏకమై కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడును మా అందరి ఓటు హక్కు ద్వారా అధికారంలో నుంచి దించుతామని హెచ్చరించారు.

# సీ.ఎస్.ఐ. సంఘములో అన్నదాన కార్యక్రమం

### సీ,ఎస్,ఐ. సంఘములో ఘనముగా జరిగిన ఉపవాస ప్రార్థనలలో పాల్గొన్న వాళ్లందరికీ అన్నదాన కార్యక్రమం

### నిర్వహించిన డక్క, సుదర్శన్ రావు, కుమారులు కిషోర్ కుమార్, శ్రీకాంత్, కోడళ్ళు :-రెవరెండ్ వేల్పుల.ప్రసాద్ బాబు

**పాములపాడు మార్చి -21 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడుమండల కేంద్రంలోని, సి ఎస్ ఐ సంఘములో శుక్రవారం, ఉపవాస ప్రార్థనలు చాలా గొప్పగా ఘనముగా జరిపారు. అదేవిదంగా అతి పవిత్రంగా, ఆచరించుకొనే దినాలు, క్రైస్తవులంతా, యేసుక్రీస్తు శ్రమలను గుర్తిస్తూ 40 దినములు అతి పవిత్ర ముగా, ఆచరించుకుంటున్న ఉపవాస, దినాలు,ఈ స్టర్ పండుగ అందరికీ క్రైస్తవులకు అందరికీ చాలా గొప్ప పండుగ. ఎందుకు అంటే యేసుక్రీస్తు వారు చనిపోయి తిరిగి లేచిన పండుగనే ఈస్టర్ పండుగ. రెవరెండ్. వేల్పుల.ప్రసాద్ బాబు మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు. ఇది యావత్ ప్రపంచానికి గర్వంగా చెప్పుకోదక్క విశేషమైన గొప్ప పండగ. ఏసుప్రభువు వారు చనిపోయి తిరిగి లేచాడు అంటే. పునరుత్తాన క్రీస్తు చూపిన ప్రేమ దయ శాంతి మార్గం, సమస్త మానవాళికి, అనుసరణీయం అని ప్రేమ క్షమాపణలు జీవితాన్ని.నూతన అన్ని ఇస్తాయి ఇది నిరూపించడానికి సమాధి నుండి సజీవుడై తిరిగి వచ్చాడన్నారు. ప్రేమ అనురాగం, ప్రతి ఒక్కరికి ఒకరి పట్ల ఒకరికి పగలు ద్వేషాలు ఉండకూడదు. అందరూ సమానులే సమానత్వంతోని ఉండాలి అని ప్రసాద్ బాబు దైవ సందేశం ఇచ్చారు.కానీ నాకు దేవుడు ఈరోజు అంటే



మనకోసం, మన పిల్లలకోసం యేసుక్రీస్తు వారు ప్రాణం పెట్టి చనిపోయి మనకోసం యేసుక్రీస్తు వారు చెప్పినట్లు 3 వ రోజు తిరిగి లేచాడు. కాబట్టి మనము మనకోసం మన పాపాలు దేవుడు సన్నిధానంలో ఒప్పుకొని అందరూ పరలోకరాజ్యానికి వారసులవ్వాలని, ప్రభునామంలో రెవరెండ్. ప్రసాద్ బాబు దైవ సందేశం ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి బుధవారం మరియు శుక్రవారం అనగా ఈరోజు ప్రార్థనలు అనంతరం సిఎస్ఐ చర్చిలో దాతలు డక్క.సుదర్శన్ రావు మరియు డక్క.యశోదమ్మ. కుమారులు డి. కిషోర్ కుమార్, రెండవ కుమారుడు మీ సాక్షి న్యూస్ విలేఖరి డక్క.శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు అన్నదాన కార్యక్రమం పెట్టడం జరిగింది. కోడళ్ళు సువార్తమ్మ, శ్యామలమ్మ, వేల్పుల.శ్వేత, గారి కుటుంబ సభ్యులు కలిసి ఉపవాసాలు ఉన్న విశ్వాసులకు రకరకాల ఆశీర్వాద భోజనాలు, పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీ సాక్షి న్యూస్ తెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా స్టాప్ రిపోర్టర్ డక్క.శ్రీకాంత్, జానీ, శిరోమణి, మరియమ్మ,పాస్టర్. సుకుమార్, వసంత, సంఘ పెద్ద మనుషులు, సంఘ కాపరి, బాలరాజు,మాలమహానాడు జాతీయ నాయకులు కే.అంకన్న. నల్లమల్ల.అబ్రహం, సిఎస్ఐ సంఘ పెద్దలు, సి ఎస్ ఐ సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవుడు కృప ద్వారా విజయవంతం కావడం చాలా ఆనందం దాయకం అని చెప్పడం జరిగింది.

# అశాస్త్రీయమైన వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న లక్క భూషణం

**నంద్యాల మార్చి 21( రిపబ్లిక్ న్యూస్) :** అశాస్త్రీయమైన పద్ధతిలో ఎస్సీలను వర్గీకరించడము సరికాదని మాల ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు లక్క భూషణం మేకల సుబ్బన్న,బత్తుల రవికుమార్, గుడిపల్లి సుజిత్ లక్కమల్ల మద్దిలేటిలు అన్నారు స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను చేసే అధికారము రాష్ట్రాలకు లేదన్నారు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టడం సరికాదన్నారు 2011 జనాభాను ఆధారం చేసుకొని 2025లో వర్గీకరణ చేయడం కుదరదు అన్నారు.వర్గీకరణ చేయవలసి వస్తే ప్రస్తుత కుల గణన చేపట్టిన తర్వాతనే చేయాలన్నారు. రిజర్వేషన్లు అనేది పేదరికం ఆధారం చేసుకొని ఆనాడు రాజ్యాంగ నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఏర్పాటు చేశారు. అయితే నేడు పాలకులు కులాలను ఆధారం చేసుకుని వర్గీకరణ చేయడం సరైన విధానం కాదన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎస్సీల జనాభా ప్రస్తుతము 25 శాతానికి పైగా ఉందన్నారు. దానికి అనుగుణంగా రిజర్వేషన్ల శాతం పెంచవలసిన అవసరం ఉందని వారు కోరారు.ప్రభుత్వము రాష్ట్రంలోని మాలల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొనకుండా ఒంటెద్దు పోకడతో తమ ఇష్టానుసారంగా వర్గీకరణ చేపట్టడం శాస్త్రియమనీ వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాల ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు సోమున సోమయ్య, వీరేష్, రాజకుమార్, రామదాసు, రాజ్ కుమార్, ప్రవీణ్, సంజీవకుమార్,విజయ్ కుమార్, మద్దయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన... జిల్లా ఎస్పీ.**





**కర్నూల్ ప్రతినిధి మార్చి 21 ( రిపబ్లిక్ న్యూస్):** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ ఉపవాసాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ముస్లిం పోలీసు సిబ్బందికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హాజరయ్యారు. ఇఫ్తార్ విందును స్వీకరించారు. మండ్లెం పీఠాధిపతి కరీముల్లా ప్రార్థన చేయించి, అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ. ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటిందన్నారు. ఈ విందులో ముస్లిం పోలీసు అధికారులు , సిబ్బందితో పాటు ఇతర పోలీసు అధికారులు సైతం పాల్గొన్నారన్నారు. ఉపవాసాలు ఉండే ముస్లింలు వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏప్రిల్ 1వ తారీఖు నుండి వడ్ల పంట ఉత్పత్తుల యొక్క క్రయ విక్రయాలు



**కర్నూలు ప్రతినిధి మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు మార్కెట్ యార్డు నందు వడ్ల పంట ఉత్పతుల యొక్క క్రయవిక్రయాలు కడప సంయుక్త సంచాలకులు రామాంజనేయులు ప్రారంభించడం జరిగింది. రైతు సోదరులు ఈ అవకాశాన్నీ సాధ్వినియోగం చేసుకోవలసిందిగా సంయుక్త సంచాలకులు రామాంజనేయులు మరియు కార్యదర్శి జయలక్ష్మి తెలియజేసారు. ఆర్తిక సంవస్తరం ముగింపు ఉన్న కారణం ఏప్రిల్ 1 వ తారీకు నుండి ప్రతిరోజు వడ్ల పంట ఉత్పత్తుల యొక్క క్రయవిక్రయాలు జరుగుతాయి అని తెలియజేసారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసిల్దార్ పద్మావతి

**బండి ఆత్మకూరు, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తహసిల్దార్ పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆమె పరీక్ష కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. ఈ క్రమంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ వివరించారు.కాగా మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో 538 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 15 మంది హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డిలు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్లు ఎస్ వెంకటరమణ, సుబ్బిరామిరెడ్డి, ప్రసాద్ రెడ్డిలు ఆయా పరీక్ష కేంద్రాల డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో కలిసి పరీక్షల్లో పకడ్బందీగా నిర్వహించారు.

# కేజీబీవీలో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ



**బండి ఆత్మకూరు, మార్చి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-** కస్తూరిబా బాలికల విద్యాలయంలో 2025, 26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు విద్యార్థినీల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్ ఓ దాక్షాయని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆసక్తిగల విద్యార్థినీలు నేటి నుంచి ఏప్రిల్ 11 వ తారీకు లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, నిరుపేద బాలికలు మాత్రమే అర్హులన్నారు. కేవలం ఆన్లైన్ దరఖాస్తులు మాత్రమే తీసుకోబడతాయని ఎస్ ఓ తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఆసక్తిగల విద్యార్థినిలు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధ్రువ పత్రాలు**

విద్యార్థిని ఆధార్ కార్డు, పుట్టిన తేదీ నమోదుతో స్టడీ సర్టిఫికేట్, తల్లిదండ్రుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, 5 వ తరగతి చదివిన వివరాలు ఉండే విధంగా చూసుకోవాలి. అలాగే ఇంటర్ విద్యార్థినీలు అయితే పై వాటితో పాటు పదవ తరగతి చదివిన వివరాలు స్కూల్, మీడియం, పదవ తరగతి హాల్ టికెట్ నెంబర్, విద్యార్థిని యొక్క ఫోటో, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని బండి ఆత్మకూరు మండలంలోని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఓ కోరారు.

# చిన్నారి ఖర్చులకు ఐదువేలు సహాయం :డీఈఓ..



**కర్నూలు ప్రతినిధి మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)** పబ్లిక్ పరీక్షల్లో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ కోసిగిలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. కోసిగి మండలం చింతకుంట గ్రామానికి చెందిన పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి చిన్నారిని పరీక్ష అనంతరం మౌంట్ కార్మెల్ పాఠశాలకు వెళ్లి పలకరించారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేనందున,గత్యంతరం లేని స్థితిలో రూ.450 దినసరి కూలీగా తన తల్లిదండ్రులలో పాటు గుంటూరు మిరపకాయల పనికి వెళ్ళింది. స్థానికులు సదరు విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో చిన్నారి పరీక్షలు రాసేలా ప్రయాణం ఏర్పాట్లు చేశారు.ఆ బాలిక డీఈఓతో మాట్లాడుతూ గత పరీక్షల్లో తనకు మెరుగైన మార్కులు వచ్చాయని,పరీక్షలో కూడా 80మార్కులు వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.గైర్హాజరైన సబ్జెక్టులను సప్లిమెంటరీ పరీక్షల్లో బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకుంటానని చెప్పడం, ఖచ్చితంగా పాసై ఇంటర్మీడియట్ బైపిసి చదువుతానని చెప్పడంను డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు.చిన్నారి చెప్పిన విషయాలపట్ల స్పందించిన డీఈఓ ఐదువేలు వెంటనే ఇచ్చి ధైర్యం చెప్పారు. పదవతరగతి అనంతరం ఇంటర్మీడియట్ విద్యకు కస్తూరిబా కళాశాలలో చేర్పించి చదివిస్తామని, ఆదుకుంటామని డీఈఓ హామీ ఇచ్చారు. చిన్నారి పదవతరగతి పరీక్షలు వదిలేసి గుంటూరుకు వలస వెళ్ళిన సంగతి తెలిసిందే. ఈ వార్త పత్రికల్లో ప్రచురితమవ్వడంతో ప్రభుత్వం స్పందించింది.చిన్నారి పరీక్షలు రాసేలా గుంటూరు - కర్నూలు జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకొని స్వగ్రామానికి రప్పించారు. చిన్నారి పరీక్షలకు హాజరయ్యేలా జిల్లా విద్యాధికారి తక్షణ ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 172 కేంద్రాలకుగానూ 253మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.ప్రైవేట్ లో 40 విద్యార్థులు గైర్హాజరయ్యారు.జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

# పవన్ కల్యాణ్ 'హరిహర వీరమల్లు' డబ్బింగ్ పనులు ప్రారంభం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో క్రిష్/జ్యోతికృష్ణ డైరెక్షన్ లో రూపుదిద్దుకుంటున్న చిత్రం హరిహర వీరమల్లు... స్వోర్డ్ ఆఫ్ స్పిరిట్ అనేది ట్యాగ్ లైన్. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్ పై ఏఎం రత్నం సమర్పణలో వస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ మే 9న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తాజాగా ఈ చిత్రం డబ్బింగ్ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు మేకర్స్ అప్ డేట్ ఇచ్చారు. అసమాన హీరోయిజంను తెరపై చూసేందుకు కొన్నిరోజుల సమయం మాత్రమే ఉంది అంటూ పేర్కొన్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.




# సైలెంట్‌గా మొదలుపెట్టిన చైతన్య



అక్కినేని నాగచైతన్య తండేల్ సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లవ్ స్టోరీలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించగా, గీతా ఆర్ట్స్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. గత కొన్ని సినిమాలుగా సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న చైతన్య తండేల్ సక్సెస్ తో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చాడు.ప్రస్తుతం తండేల్ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న నాగ చైతన్య తన తర్వాతి సినిమాను ఇప్పటికే విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే. చైతన్య కెరీర్లో 24వ సినిమాగా ఇది తెరకెక్కుతుంది. %చీజ%24 టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమా ను గతేడాది చైతూ బర్త్ డే సందర్భంగా కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. పోస్టర్ ను బట్టి సినిమా మైథలాజికల్ థ్రిల్లర్ అని అందరికీ అర్థమైంది.తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా షూటింగ్ సైలెంట్ గా మొదలైనట్టు తెలుస్తోంది. ఇటీవలే సినిమాను మొదలుపెట్టి నాలుగు రోజుల పాటూ షూటింగ్ కూడా చేశారట. త్వరలోనే మరో %చీజ%24కు సంబంధించిన మరో షెడ్యూల్ మొదలుకానున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే.శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏడాది చివరకు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ మూవీకి వృషకర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని ఇన్ సైడ్ టాక్. దీంతో పాటూ మరికొన్ని టైటిల్స్ ను కూడా కార్తీక్ ఈ సినిమా కోసం అనుకుంటున్నాడట.విరూపాక్ష సినిమాకు మ్యూజిక్ అందించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు కూడా సంగీతం అందించనున్నాడు. భారీ బడ్జెట్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో రూపొందనున్న ఈ సినిమాకు శ్యామ్ దత్ సినిమాటోగ్రఫీ అందించనుండగా, సినిమా షూటింగ్ అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో జరగనున్నట్టు తెలుస్తోంది.

# 'ఓదెల 2' నుంచి బిగ్ అప్డేట్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ సీక్వెల్ చిత్రాల్లో 'ఓదెల 2' కూడా ఒకటి. దర్శకుడు సంపత్ నంది తన సొంత బ్యానర్‌పై ప్రొడ్యూస్ చేస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇక ఇప్పటికే షూటింగ్ ముగించుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.అయితే, ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీగా ఉన్నారు. ఈ అప్డేట్ ఏమిటనేది తెలియాల్సి ఉంది. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్స్ వెల్లడించబోతున్నట్లు చిత్ర వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇక ఈ బిగ్ అప్డేట్‌ను మార్చి 22న ఉదయం 10.35 గంటలకు రివీల్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.ఈ సినిమాలో తమన్నా నాగసాధువు పాత్రలో నటిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పీక్స్‌కు చేరుకున్నాయి. ఇక హెబ్బా పటేల్, వశిష్ట సింహ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లుక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.






# సమంతకు ఉత్తమ నటి అవార్డు

సమంత... తెలుగులోనే కాదు, హిందీ, తమిళం వంటి ఇతర భాషల్లోనూ ప్రతిభావంతమైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల కాలంలో ఆమె తెలుగులో నటించిన సినిమాలు ఏవీలేవు. అయినప్పటికీ వెబ్ సిరీస్ ల ద్వారా అభిమానులను అలరిస్తూనే ఉంది. అమ్మడి క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదంటే అతిశయోక్తి కాదు. తాజాగా సమంతకు ఓటీటీలో ఉత్తమ నటి అవార్డు లభించింది. 'హనీ-బన్నీ' సిరీస్‌లో అద్భుతమైన నటన కనబరిచినందుకు ఒక ప్రముఖ మీడియా సంస్థ ఆమెను ఈ పురస్కారంతో సత్కరించింది. ఈ అవార్డును అందుకోవడం పట్ల సమంత తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల నడుమ 'హనీ-బన్నీ' సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని సమంత పేర్కొంది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపింది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్‌ల వల్లే తాను 'సిటాడెల్ హనీ-బన్నీ'ని పూర్తి చేయగలిగానని సమంత చెప్పింది. సిరీస్‌ను పూర్తి చేయడానికి వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని ఆమె కృతజ్ఞతలు తెలిపింది.సిటాడెల్ హనీ బన్నీ షూట్ సమయంలో సమంత మయోసైటిస్ వ్యాధితో బాధపడిన సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంపాటు చికిత్స పొందిన సమంత ప్రస్తుతం కోలుకుని ఫిట్ గా తయారైంది.

# చరణ్, లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్ పై క్రేజీ బజ్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇపుడు బుచ్చిబాబు సానా అలాగే సుకుమార్ ల కలయికలో భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే తన తోటి ఉన్న స్టార్స్ లా మరిన్ని సినిమాలు తన లైనప్ లో లేవు. అఫీషియల్ గా అయితే ఈ రెండే కనిపిస్తుండగా నెక్స్ట్ సినిమాలు ఏంటి ఎవరితో అనేవి ఇంకా ఖరారు కావాల్సి ఉంది. అయితే ఈ చిత్రాల్లో కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో చేయనున్న సినిమా కూడా ఒకటని కొన్నాళ్ల నుంచి రూమర్స్ ఉన్నాయి.మరి ఈ క్రేజీ కాంబినేషన్ పై ఇపుడు కొత్త బజ్ వినిపిస్తుంది. దీనితో ఈ చిత్రంని కన్నడ నిర్మాణ సంస్థ కే వి ఎన్ ప్రొడక్షన్స్ వారు టేకప్ చేయనున్నట్టుగా టాక్. వీరు ఆల్రెడీ లోకేష్ తో కొన్ని సినిమాలు సైన్ చేసుకోగా అందులో ఒకటి గ్లోబల్ స్టార్ తో కూడా ఉంటుంది అని టాక్. మరి చూడాలి ఈ కలయిక ఎంతవరకు నిజం అవుతుంది అనేది. మరి ఒకవేళ నిజం అయితే మాత్రం మరో లెవెల్లో ఇది ఉండొచ్చు.






# రష్మికను అందుకోవడం కష్టమే

కిరిక్ పార్టీ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన రష్మిక అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన రష్మిక నేషనల్ క్రష్ గా మారి దేశమంతా తన గురించి మాట్లాడుకునేలా చేసింది. తన అందం, నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న రష్మిక అశేషమైన క్రేజ్ ను సొంతం చేసుకుంది.నేషనల్ వైడ్ లో ప్రస్తుతం రష్మికకు ఉన్న క్రేజ్ మరే హీరోయిన్ కు లేదు. అమ్మడు ఈ మధ్య పట్టిందల్లా బంగారమే అవుతుంది. తాను నటించిన ప్రతీ సినిమా ఎంతో క్రేజ్ తెచ్చుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు రష్మిక అందరికీ లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. ప్రస్తుతం రష్మిక ఇండియన్ సినిమా క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతోంది.రష్మిక ఏ ముహూర్తాన పుష్ప సినిమా చేసిందో కానీ ఆ సినిమా తర్వాత నుంచి తన కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. పుష్ప నేషనల్ వైడ్ సక్సెస్ అయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో చేసిన యానిమల్ మూవీ కూడా బాక్సాఫీస్ వద్ద వండర్స్ సృష్టించింది. ఇక పుష్ప2 గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక రీసెంట్ గా బాలీవుడ్ లో చేసిన ఛావా సినిమా కూడా భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే.

# గౌతమ్ యాక్టింగ్‌కు మహేశ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ..




సూపర్ స్టార్ మహేశ్ బాబు తనయుడు గౌతమ్ ఇప్పటికే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. తండ్రి బాటలోనే నటనపై ఆసక్తితో ఉన్న గౌతమ్ గత కొంతకాలంగా అమెరికాలో ఉంటూ.. న్యూయార్క్‌లోని ప్రముఖ యూనివర్సిటీలో యాక్టింగ్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. ఇందులో భాగంగా తనలోని నటన నైపుణ్యాన్ని బయటపెడుతూ ఇటీవల అతడు ఒక స్కిట్‌లో నటించాడు. తోటి విద్యార్థితో కలిసి గౌతమ్ చేసిన ఈ స్కిట్ తాలూకు వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో ప్రారంభంలో చిరునవ్వుతో కూల్‌గా కనిపించిన అతడు... కొద్ది క్షణాల్లోనే ఆగ్రహావేశాలతో డైలాగ్ చెబుతూ కనిపించాడు. ఇక వీడియో చూసిన ఘట్టమనేని అభిమానులు గౌతమ్ నటనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. భలే యాక్టింగ్ అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.

# లక్ష్యం మేరకు నీటి కుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**











**నంద్యాల ప్రతినిధి, మార్చి 21, రిపబ్లిక్ న్యూస్:–** ఈనెల 22న ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు నీటి కుంటల పనులను ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుండి ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారుకలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకమారి, డిఆర్ఓ రాము నాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 1/3 వ వంతు అటవీ భూములు ఉన్నాయని... 14 మండలాలలో 48 చెంచు గూడెంలలో గిరిజనులు నివసిస్తున్నారని ఆర్ఓఎఫ్ఆర్ కింద ఇచ్చిన పంట పొలాలలో నీటి నిల్వ కోసం నీటి కుంటల ఏర్పాటుకు అనుమతించాలని డిప్యూటీ సీఎంను కోరారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజనులకు ఇచ్చిన భూములలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసి ఫారం పాండ్ల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నీటి సంరక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం రోజు జిల్లా వ్యాప్తంగా 2,590 ఫారం పాండ్ల నిర్మాణ లక్ష్యానికి కాను 1380 నీటి కుంటల నిర్మాణానికి మంజూరులు ఇచ్చామని ఇప్పటివరకు 921 గ్రౌండింగ్ చేయగా 120 పూర్తి చేశామన్నారు. పెండింగ్ లో ఉన్న ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఇంకా నిర్మాణం చేపట్టని 1669 ఫారం పాండ్ల గ్రౌండింగ్ కు రైతులను మోటివేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన 854 మినీ గోకులం షెడ్ల లక్ష్యానికి గాను 555 గోకులం షెడ్లు పూర్తి చేశామని మిగిలినవి త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 150.55 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 146.69 కిలోమీటర్ల సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం నిల్చామని కలెక్టర్ తెలిపారు.

# ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి, మార్చి 21, రిపబ్లిక్ న్యూస్ :– తీవ్ర వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.

### వడదెబ్బ లక్షణాలు

తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి అని తెలిపారు.

### ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తెలుపు రంగుగల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలనీ, తలకు టోపి పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలనీ, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని త్రాగవలెననీ, ఓరల్ రీహైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగాలని, వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చి, వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తూ ఐస్ వాటర్ బట్టను నుంచి శరీరం అంతా తుడువవలెను. శరీర ఉష్ణోగ్రత 101 – డిగ్రీస్ కంటే లోపు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ, ఫ్యాన్ కింద ఉంచాలి అని , వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను అని , మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి అని , ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి అని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసముగాని, కొబ్బరి నీరు లేదా చల్లని నీరు త్రాగాలి అని , తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న డాక్టరు ని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును అని చెప్పారు .



### ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి

సూర్య కిరణాలకు, వేడి గాలికి గురి కాకుడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు అని , వేసవికాలంలో నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు అని , తలకు టోపీ లేక రుమాలు లేకుండా సూర్యకాంతిలో తిరగరాదు అని, వడదెబకు గురి అయిన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు అని, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు అని, మధ్యాహ్నం తరువాత (అనగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కాలంలో) ఆరుబయట ఎక్కువ శారీరిక శ్రమతో కూడిన పని చేయరాదు అని, ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థములు మరియు తేనె తీసుకొన కూడదనీ, శీతలపా నీయములు, మంచు ముక్కలు వంటివి తీసుకొంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుందనీ కావున వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

**కలెక్టర్ల సదస్సుకు పటిష్ట నివేదికలు సిద్ధం చేయండి**



నంద్యాల ప్రతినిధి , మార్చి 21, రిపబ్లిక్ న్యూస్:– వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులు పెద్ద ఎత్తున ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 25, 26 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సదస్సులో వివరించాల్సిన అంశాలపై సమీక్షించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు కేసీ కెనాల్, కుందూ నది, ఎస్సార్ బీసీ కాలువలపై ఆధారపడి ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో పూర్తిగా నీటిని నింపాలన్నారు. జిల్లాలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీలు నిర్వహించి నివేదికలు ఇవ్వాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో వడదెబ్బ, అతిసారా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సంబంధిత వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చికిత్సలకు అవసరమయ్యే మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ, అతిసార వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో విస్తృతస్థాయి అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలలోని ముఖ్య కూడలి ప్రదేశాలలో చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్ లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ట్యాప్ తో కూడిన మంచినీటి కుండలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. నంద్యాలలో 89 ఆర్వో ప్లాంట్లు, ఆత్మకూరులో 29, నందికొట్కూరులో 17, డోన్ లో 28, బేతంచెర్లలో 12, ఆళ్లగడ్డలో 23 ఆర్వో ప్లాంట్లతో పాటు గ్రామీణ ప్రాంతాలలో 360 వెరసి మొత్తం 558 ఆరో ప్లాంట్లు అందుబాటులో ఉన్నాయని ప్రతి నెల నీటి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని మున్సిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో పశుసంపదకు పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు నీటి కొరత లేకుండా కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, పశుసంవర్ధక అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## క్యాన్సర్ వంటి వ్యాదులు పెరుగుదలను అరికట్టెందుకు

# కేంద్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**





నంద్యాల, మార్చి 21, రిపబ్లిక్ న్యూస్ :: దేశంలో క్యాన్సర్ వంటి వ్యాదుల పెరుగుదలను అరికట్టేంధుకు కేంద్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించారు. శుక్రవారం లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ క్యాన్సర్ కూడా అంటువ్యాధి కాదని, క్యాన్సర్ వ్యాధి నివారణకు ప్రభుత్వాలు నిధులు చాలా వరకు తగ్గినాయని, 2019 లో రూ.175 కోట్ల నుండి 2024 లో 100 కోట్ల తగ్గించిందని, ప్రభుత్వాలు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి %జేపీ% నడ్డా స్పందిస్తూ

- కాన్సర్ వ్యాధి చికిత్సకు సంబంధించి దేశ వ్యాప్తంగా 37 – డే కేర్ సెంటర్లు ఉన్నవని, 770 చికిత్స కేంద్రాలు – అంటు వ్యాధి కాని రోగాలకు సంబంధించి పని చేస్తున్నాయన్నారు.

6401 – చికిత్స కేంద్రాలు – కేంద్ర ప్రభుత్వ ఆద్వర్యంలో పనిచేస్తన్నాయని,

19 – రాష్ట్ర క్యాన్సర్ సెంటర్లు, 20 – తృతీయ క్యాన్సర్ సెంటర్లు, దానితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 22. %సా×మీ% లో పూర్తి స్థాయి విభాగాలు ఏర్పాటు చేసి క్యాన్సర్' గుర్తించటం, నయం చేయడం కోరకు అధిక నాణ్యత పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ కు సంబంధించిన నిధుల విడుదలలో ఎలాంటి తగ్గుదల లేదని అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతి జిల్లా కేంద్రంలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. 2025 సంవత్సరానికి గాను 200 డే–కేర్ సెంటర్లు ప్రారంభించి అందులో కీమోథెరపీ చికిత్స అందిస్తాము అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక వసతులతో కూడిన క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను హర్యాణాలో, 1460 పడకలతో కూడిన ఆసుపత్రిని ఏర్పాటు చేయటం, కోలకత్తాలోని చిత్తరంజన్ క్యాన్సర్ ఇన్సిట్యూట్ ను 500 కోట్ల నిధులతో ఆధునికరిస్తున్నామని వివరించారు.

# భారత దేశానికి రైతులే వెన్నెముక.

- రైతులు బాగుంటే దేశం బాగుంటుంది.
- రైతుల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి.
- రైతులు ఆనందంగా ఉంటే ఆహారం కొరత లేకుండా పంటలు పండిస్తారు.
- రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి.





**నంద్యాల, మార్చి 21, రిపబ్లిక్ న్యూస్::** భారతదేశానికి రైతులే వెన్నముక,రైతులు బాగుంటే దేశం బాగుంటుందని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ 62 వ పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి డైరెక్టర్లు ఆనేపు రామ కృష్ణ నాయుడు,వెంకట రత్నం,కె. సి.హరి, తాతి రెడ్డి తులసిరెడ్డి, వంగల శశి భూషన్ రెడ్డి,గుండు బోగుల నరసింహారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి రైతులు వెన్నముక అంటారు,రైతులు బాగుంటేనే దేశం బాగుపడుతుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పిస్తే ,రైతులు ఉత్సాహంగా పంటలు పండించి ఆహారం కొరత లేకుండా చూస్తారని అన్నారు. ప్రధానంగా రబీ,ఖరీఫ్ సీజన్ లలో రైతులకు ఎరువుల సమస్య పట్టి పీడిస్తుంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు పంటలు పండించే సీజన్ ముందు ఆయా జిల్లాల్లో సాగు విస్తరణ ప్రణాళికలు సిద్ధం చేసుకొని పంటలకు సరిపడ ఎరవుల వివరాలు ముందుగా ప్రభుత్వానికి అందిస్తే రైతులకు ఎరువుల కొరత ఉండదని అన్నారు. అధికారులు రబీ,ఖరీఫ్ సీజన్లను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎరువులు నిత్యం అందుబాటులో పెట్టాలని కోరారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ,గిట్టు బాటు ధర కల్పిస్తే రైతులు ఆనందంగా ఉంటారన్నారు. కర్నూల్,నంద్యాల ప్రాంతాల్లో జొన్నలు కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు ఎరువులు,గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

# ఏపీలో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై దాడులు





**అమరావతి,మార్చి 21(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం. స్నేహిత, డ్రగ్స్ ఏడీ నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపుల్లో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీ లో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టుకున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లాలో 16చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవి కృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి. అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ వెల్లడించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com